## ఆత్మీయ సత్కారాన్ని విజయవంతం చేయండి

### కాంగ్రెస్ పార్టీ మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ వీరన్ననాయక్

**హుస్నాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త :** ఈనెల 16న హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో గిరిజన మంత్రి సీతక్కతోపాటు గెలుపొందిన మరో 12 మంది గిరిజన శాసనసభ్యులకు గిరిజన ఉద్యోగ, ప్రజా,విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆత్మీయ సత్కారానికి మేదావులు, గిరిజనులు, యువకులు, విద్యార్థులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ వీరన్ననాయక్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నిర్వహించబోయే ఈ ఆత్మీయ సత్కార కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు ఎమ్మెల్యేలు హాజరువుతున్నారన్నారు.సత్కార కార్యక్రమంలో గిరిజన తెగల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ బిరేష్‌లాల్,డాక్టర్ రమేష్‌నాయక్, హనుమంత్‌నాయక్,డాక్టర్ మహేష్,డాక్టర్ మహేష్,శ్రీనివాస్‌తో పాటు పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## డీఈవోను కలిసిన ఉపాధ్యాయ సంఘం నాయకులు


డీఈవో రాధాక్రిష్ణను సత్కరిస్తున్న నాయకులు

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** జిల్లా విద్యాధికారి రాధాక్రిష్ణను చిన్నశంకరంపేట కు చెందిన ఉపాధ్యాయ సంఘం నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన కార్యవర్గం ఏర్పడిన తరుణంలో డీఈవోను కలిసినట్లు వారు తెలిపారు. విద్యార్థు లకు మెరుగైన, నాణ్యమైన విద్యను బోధించి వారి బంగారు భవిష్యత్తుకు బాటు వేయాలని డీఈవో తెలిపారు. అనంతరం వారు డీఈవో రాధాక్రిష్ణను ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు రాజగోపాల్, ప్రధాన కార్యదర్శి పోచయ్య, రాష్ట్ర నాయ కులు నర్సింలు,రాజు, శివప్రసాద్, సత్యనారాయణ, జబ్బర్ తదితరులు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్

## అభివృద్ధి పనులను జనవరిలోగా పూర్తి చేయాలి

### సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరీమఅగర్వాల్

**చేర్యాల, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** చేర్యాల మున్సిపాలిటీ పరిధి లో జరుగుతున్న అభివృద్ధి పనులు జనవరిలోగా పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్ అధికారులను ఆదేశించారు. గురు వారం చేర్యాల పట్టణంలో జరుగుతున్న వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్, వైకుంఠధామం, ఇంటిగ్రేటెడ్ కార్యాలయ కాంప్లెక్స్ నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్ పరిశీలించి సంబంధిత అధికారులతో శానిటేషన్, ఇతర అభివృద్ధి పనులపై సమీక్షించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ పట్టణంలో జరుగుతున్న పనులపై మరింత చొరవ తీసుకుని నూతన సంవత్సరంలోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వారితో మున్సిపల్ కమీషన్ రాజేంద్ర కుమార్, మున్సిపల్ ఏఈ శ్రీకాంత్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కళ్యాణ్ చక్రవర్తి, మేనేజర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌కు సాజీర్ పాషా ఎంపిక

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** అల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా రాష్ట్ర జట్టుకు సిద్దిపేట జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఎం.డి.సాజీర్ పాషా ఎంపికయ్యారు. ఈనెల 15 నుంచి 23 వరకు జరిగే టోర్నమెంట్‌లో తెలంగాణ జట్టులో ప్రాతినిధ్యం వహిం చడంతో పాటు తెలంగాణ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహారించనున్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యకదర్శి, కౌన్సిలర్ కలకుంట్ల మల్లికార్జున్, సామలేటి మహేష్, విజయ్, కిషోర్ బాబు, మధు, అబ్దుల్ అభినందించారు.

## అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన దుబ్బాక ఎమ్మెల్యే

**దుబ్బాక, డిసెంబర్ 14, ప్రభాతవార్త:**



ప్రమాణ స్వీకారం చేస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా దుబ్బాక నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పోటి చేసి అధిక మెజార్టీతో గెలుపొందడం జరిగింది. దుబ్బాక నియోజవకవర్గం నుండి గెలిచిన కొత్త ప్రభాకర్ రెడ్డి గురువారం హైదరాబాద్‌లోని అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. దుబ్బాక నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా ఎస్పికి టీఎన్జీవో నేతల శుభాకాంక్షలు


జిల్లా ఎస్పిని కలుసుకున్న టీఎన్జీవో నాయకులు

**సంగారెడ్డి మున్సిపాలిటి, డిసెంబరు 14, ప్రభాతవార్త:** ఇటీవల శాసన సభ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా ముగిసేలా చర్యలు తీసుకున్నందుకు టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు యండి జావిద్ అలీ జిల్లా ఎస్పి సిహెచ్ రూపేష్ చెన్నూరి గురువారం అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఎండి జావిద్ అలీ మాట్లాడుతూ టీఎన్జీవోస్ భవనాలను, ఆస్తులను కాపాడాల్సిందిగా కోరగా సానుకూలంగా ఎస్పి స్పందించారని ఆనందం వ్యక్తం చేశారు. కార్యనరకమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి వి రవి, అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, పి వెంకట్‌రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, కేంద్ర సంఘం మహిళా కార్యదర్శి నిర్మలా రాజకుమారి, కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ కార్యదరిన ఖాజ గౌస్ హష్మి, విజయ్, శ్రీనివాస్, కొండల్, సుధామణి తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదుపై అవగాహన సదస్సు

### -నర్సాపూర్ ఆర్డీవో శ్రీనివాస్

**వెల్దుర్తి, డిసెంబర్14 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం అంగన్‌వాడీ టీచర్లకు నర్సాపూర్ ఆర్డీవో శ్రీనివాస్ ఓటరు నమోదుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుల్లో ఫారం-6, ఫారం-7, ఫారం-8ల గరించి బీఎల్‌వోలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వెల్దుర్తి తహశీల్దార్ తులసీరాం, మాసాయిపేట తహశీల్దార్, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.


ఓటరు నమోదుపై అవగాహన కల్పిస్తున్న ఆర్డీవో శ్రీనివాస్

# దివ్యాంగుల క్రీడా పోటీలకు ఏర్పాట్లు చేయాలి

### అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**సంగారెడ్డి మున్సిపాలిటి, డిసెంబరు 14, ప్రభాతవార్త:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాస్థాయిలో దివ్యాంగుల క్రీడా పోటీల నిర్వహణకు అవసరమన ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అదికారులకు సూచించారు. గురువారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో మహిళ శిశు దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, అనుబంధ శాఖల అధికారులతో దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని క్రీడా పోటీల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు చేయాలన్నారు. జూనియర్, సీనియర్ విభాగాలలో పోటీలు ఉంటాయన్నారు. 10 నుంచి 16 సంవత్సరాల లోపు వారిని జూనియర్, 17 సంవత్సరాలు పైబడిన వారిని సీనియర్‌లుగా (బధిరులు, అంధులు, శారీరక, మానసిక వైకల్యం గల దివ్యాంగ మహిళలు, పురుషులు) క్రీడా పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. క్రీడాకారులకు భోజన ఏర్పాట్లు చేయాలని డిడబ్ల్యుఓకు సూచించారు. కార్యక్రమంలో డిడబ్ల్యూఓ సంధ్యారాణి, డిఆర్‌డిఓ శ్రీనివాస్‌రావు, డిఈఓ వెంకటేశ్వర్లు, యువజన క్రీడల అధికారి రామచందర్ రావు, డిఎంఆండ్‌హెచ్‌ఓ డాక్టర్ గాయత్రీదేవి, మెప్మా పీడీ గీత, మున్సిపల్ కమీషనర్ సుజాత, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.


అధికారులకు సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్


కొత్తపల్లి పంచాయితీలో రికార్డులను పరిశీలిస్తున్న డిఎల్‌పిఓ

### కొత్తపల్లి గ్రామ పంచాయతీలో

## రూ. 4 లక్షల గోల్‌మాల్

### -రికర్డులు తనిఖీ-డిపిఓకు డిఎల్‌పిఓ నివేదక

**పాపన్నపేట, డిసెంబరు 14, ప్రభాతవార్త:** మండలంలోని కొత్తపల్లి పంచాయతీలో నిధులు గోల్‌మాల్ అయినట్లు డిఎల్‌పిలో విచారణలో తేలింది. కొత్తపల్లి ఉప సర్పంచ్ బైండ్ల అంజలి ఫిర్యాదు మేరకు గురు వారం మెదక్ డిఎల్‌పిలో సతీష్‌కుమార్ పంచాయతీలో విచారణ నిర్వ హించారు. ఉప సర్పంచ్ బైండ్ల అంజలి కథనం ప్రకారం... 2018లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బైండ్ల అంజలిని వార్డు సభ్యులు ఉప సర్పంచ్‌గా ఎన్నుకున్నారు. 2022 మార్చి మాసం వరకు ఉప సర్పంచ్‌కు జాయింట్ చెక్ పవర్ ఉండగా అప్పట్లో వచ్చిన ఫిర్యాదుల మేరకు ఉప సర్పంచ్ జాయింట్ సంతకం అధికారాన్ని అధికారులు తొలగించి మరో వార్డు సభ్యుడు సోమశేఖర్‌కు అవకాశం కల్పించారు. 2022లో ఉప సర్పంచ్ అంజలికి తిరిగి జాయింట్ చెక్‌పవర్‌ను అధికారులు కల్పించారు. అధికారులు తనకు అవకాశం కల్పించినా పంచాయతీ కార్యదర్శి రాఘ వేందర్ తన డిజిటల్ సంతకం అప్లోడ్ చేయకుండానే సోమశేఖర్ సంత కంతో డిజిటల్ చెక్కులు జనరేట్ చేసి సుమారు 3 లక్షల 98వేల రూపా యల నిధులను డ్రా చేశారని అంజలి ఆరోపించారు. అక్రమంగా నిధులు డ్రా చేసిన సర్పంచ్ జగన్నాథం, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్‌లను వెంటనే సస్పెండ్ చేయాలని ఉప సర్పంచ్ అంజలి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం డిఎల్‌పిఓ సతీష్‌కుమార్, ఎంపిడిఓ లక్ష్మీకాంత్‌రెడ్డిలు జరిపిన విచారణ నివేధికను డీపిఓకు సమర్పించినట్లు ఉప సర్పంచ్ తెలిపారు.

### 23న జిల్లా ప్రజా పరిషత్ సాధారణ

## సర్వ సభ్య సమావేశం : జెడ్పీ సీఈవో శైలేష్

**మెదక్ అర్బన్, డిసెంబర్14 ప్రభాతవార్త:** మెదక్ జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈ నెల 23న ఉదయం 11 గంటలకు స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని జెడ్పీ సీఈవో శైలేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ సభ్యులు హాజరవుతారని, కావున జిల్లా అధికారులు ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశానికి సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

# సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె విరమించం

### ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరిం చడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుం దని అల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూని యన్ అధ్యక్షుడు కె.జనార్ధన్‌రెడ్డి, రాష్ట్ర కోశాధికారి మంద అంజనేయులు, ఉపాధ్యక్షుడు నాంపలి అన్నారు. గ్రామీణ తపాల ఉద్యోగుల దేశావ్యాప్త నిర వధిక సమ్మెలో భాగంగా జిల్లా కేంద్రంలోని హెడ్ పోస్టాఫీస్ అవరణలో గ్రామీణ తపాల ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారంతో మూడో రోజుకూ చేరుకుంది. సమ్మెలోభాగంగా తమ న్యాయ మైన డిమాండ్లను పరిష్కరించాలనికోరుతూ మోకాళ్ల పై నలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పై అధికారుల వేధి ంపులు వెం టనే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు.న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేవరకు ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామన్నారు. గ్రామీణ తపాల ఉద్యోగు లకు 8గంటల పని పెన్షన్‌తోపాటు అన్ని ప్రయోజనా లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సీని యర్ జిడిఎస్, ఉద్యోగులకు 12,24,36 సంవత్స రాల సర్వీస్‌కు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేసి అర్థిక ఉన్నతి కల్పించాలన్నార. గ్రూప్ బీమా రూ.5 లక్షలు, గ్రాట్యూటీ రూ. 5 లక్షలకు పెంచాల న్నారు. కాగా గ్రామీణ తపాల ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెకు సీఐటీయూ జిల్లా సహాయ కార్య దర్శి చొప్పరి రవికుమార్ సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత తపాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు సీఐటీయూ అండగా ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామీణ ప్రాంత తపాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ నాయకులు జి. శంకర్, ఎల్.తిరుపతిరెడ్డి, ఎన్సానేపల్లి ఎల్లయ్య, బాబు, రమేష్, కనకయ్య, ఇమాంబాయి, భార్గవి, మీన,శ్రీలత, శానూర్‌బేగం తదితరులు పాల్గొన్నారు.


మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామీణ తపాల ఉద్యోగులు

## ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిని కలిసిన పద్మశాలీలు


ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డికి మొక్కను అందజేస్తున్న పద్మశాలీలు

**వెల్దుర్తి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తిలోని పద్మశాలీలు నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డిని స్థానిక మాజీ జెడ్పీటీసీ ఆముద ఆంజనేయులు ఆధ్వర్యంలో గురువారం కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలను విన్నవించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీలు శ్రీనివాస్, విఠల్, యాద గిరి, రాజు, ఉప సర్పంచి సత్యనారాయణ, వార్డు సభ్యులు శ్రీనివాస్ గౌడ్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టించిన కెసిఆర్

### బిజెపి రాష్ట్ర నేత ఈటల రాజేందర్

**వర్గల్, డిసెంబర్ 14 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టిం చిన కెసిఆర్ గజ్వేల్ నియోజకవర్గంలో డబ్బు, మద్యంతో ఓట్లు కొనుగోలుచేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేసినట్లు బిజెపి రాష్ట్ర నేత ఈటల రాజేందర్ ఆరోపిం చారు. గురువారం వర్గల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజల ఆశీర్వాదంతో అధిక ఓట్లు పొందిన బిజెపి నైతిక విజయంసాధించగా, ధర్మం,న్యాయం గెలిచిందని స్పష్టంచేశారు. సమయాభావం తో నియోజకవర్గ పరిధిలోని ప్రజలను నేరుగా కలువలేకపోయానని, అయితే గజ్వేల్ ప్రజల కష్టసుఖాలలో నిరంతరం తాను భాగస్వామి అవుతానని తెలి పారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా బిజెపి చక్కటి ఫలితాలు సాధిం చిందని, అలాగే వచ్చే స్థానికసంస్థల ఎన్నికల్లో బిజెపి మంచి ఫలితాలు సాధిస్తుం దని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో పార్టీకి మంచి నాయకులు, కార్యకర్తలు ఉండగా వారు ఎన్నికల్లో బిఆర్ఎస్ బెదిరింపులు, డబ్బు, మద్యం, అక్రమ కేసులకు బెదరలేదని చెప్పారు. దేశాన్ని పరిపాలిస్తున్న పార్టీగా బిజెపికి చక్కటి ఆదరణ ఉందని, మోడి నాయకత్వంలో ప్రజా సంక్షేమ పథకాలు పేదలకు చేర్చిన ఘనత దక్కిందని అన్నారు. తన రాజకీయ జీవితంలో ఎన్నడూ ఓడిపోలేదని పేర్కొంటూ ఇది ఓటమి కాదు రేపటికి పునాది అంటూ బిజెపి నేత రాజేందర్ వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పూదరి నందన్‌గౌడ్, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టేకులపల్లి రాంరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మాజీ జెడ్పిటిసి సింగం సత్తయ్య, సురేష్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఈటల రాజేందర్

## ఎన్నికల అధికారి తీరుపై మండిపడ్డ నాయకులు

### లోటుపాట్లు రానివ్వకుండా చూసుకుంటా...ఆర్డీవో బెన్‌షాలోమ్

**హుస్నాబాద్, డిసెంబరు 14,ప్రభాతవార్త :** రాబోయే పంచాయతీ, పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా హుస్నాబాద్ ఆర్డీవో, ఎన్నికల అధికారి బెన్‌షాలోమ్ పట్టణంలోని సమీకృత భవన సముదాయంలో గురువారం సాయంత్రం అన్ని రాజకీయ పార్టీల నాయకులకు, కార్యకర్తలకు అవగా హన సదస్సు నిర్వహించారు. సమావేశంపై పాత్రికేయులకు సమాచారం అందించలేదు. సమాచారాన్ని ప్రజల్లోకి చేరేందుకు పాటుపడే విలేకరు లను సమావేశానికి ఆహ్వానించకపోవడంపై నాయకులు అధికారుల తీరు పై అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారుల తీరుమార్చు కోవాలని వారు సూచించారు. అంతేకాకుండా ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారి విధుల పట్ల నిర్లక్ష్యం చేశారని, పోలింగ్ బూత్‌కు దూరంగా ఉన్న మారుమూల పల్లెల్లో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేందుకు పూర్తి బాధ్యత తీసుకుంటానని చెప్పి నిర్లక్ష్యం చేశారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేడం లింగమూర్తి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్ భగ్గుమన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల వందలాది మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటుహక్కు వినియోగించు కోలేక పోయారని, ఓటువేసిన బ్యాలెట్ బాక్సులకు సైతం రక్షణ లేకుండా మోడల్ స్కూల్ వద్ద వదిలేసిన విషయాన్ని గుర్తుకు చేశారు. ఈ విషయాలను తన నోటీసులో ఉంచుకుని మరల జరిగబోయే ఎన్నికల్లో సౌకర్యాల లోటుపాట్లు రానివ్వకుండా చూసుకుంటానని ఆర్డీవో బెన్‌షా లోమ్ నాయకులకు నచ్చజెప్పారు. అనంతరం మాట్లాడుతూ వచ్చే ఎన్నికలకు 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరితో పాటు ఓటు హక్కు మిస్సయిన వారు ఓటు హక్కు బదిలీలకు అవకాశం కల్పించినట్లు తెలి పారు. ప్రతీ ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో హుస్నాబాద్ తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, నాయకులు అయి లేని మల్లిఖార్జునరెడ్డి, పూదరి రవిందర్‌గౌడ్, వేల్పుల రాజు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న నాయకులు

# ఏడుపాయల్లో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న కబేలా

- కబేలా కట్టు-భక్తుల జేబులు చిల్లు కొట్టు
- ఐదేళ్ల అగ్రిమెంట్-పాలకులతో సెటిల్‌మెంట్
- రూ: 150 కోడి కోసేందుకు రూ: 100
- వనదుర్గా భవానిమాత ఆలయంలో అవినీతి

**పాపన్నపేట, డిసెంబరు 14, ప్రభాతవార్త:** చారాణ కోడికి బారాణా మసాల అన్న చందంగా మండలంలోని ఏడుపాయల వనదుర్గా భవానిమాత ఆలయంలో అవినీతి చోటుచేసుకుంటున్నా పట్టించు కునే వారు కరువయ్యారు. ఆలయానికి వచ్చే భక్తుల నుంచి బహిరంగంగా కొందరు దోచుకుంటున్నా అడిగే నాథుడు లేకుండాపోయాడు. ఇందుకు సంబం ధించి పూర్తివివరాల్లోకి వెళితే... జంతు వధ నిషేధం ఉన్నా ఇక్కడ రోజు వందలాది మేకలు, గొర్రెలు, కోళ్లు కత్తులకు తెగిపోతున్నాయి. కబేలా నిర్వాహ కుడు ఐదేళ్లుగా అక్రమంగా దందా కొనసాగిస్తున్నా అధికారులచూపు అటువైపు చూడకపోవడం ఏమిటా అని భక్తులు నిలదీస్తున్నారు. ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న ఏడుపాయల వనదుర్గా భవానీమాత ఆలయంలో కబేలా రేట్లు భక్తుల కళ్లు బైర్లు కమ్మేలా చేస్తున్నాయి. 150 రూపాయల విలువ చేసే కోడిని కోసేందుకు రూ. 100 టికెట్టు, మేకలు, గొర్రెలకు అయితే 5వందల నుంచి 12వందల రూపాయలయ వరకు వసూలు చేస్తున్నారు. ఆలయానికి వచ్చే భక్తులు తమ కోరికలతో పాటు కులాసాగా రోజును గడిపేందుకు విందులు చేసుకుంటూ ఉంటారు. భక్తుల అవసరాన్ని ఆసరాగా చేసుకుంటూ అందినకా డికి దోచుకుంటున్నారు.అప్పట్లో భక్తులు విందులు చేసుకుని మేకల, గొర్రెల వ్యర్థాలను ఎక్కడివి అక్కడే పారేయడంతో పర్యావరణ కాలుష్యం జరిగేది. ఆలయ ప్రాంగణంలో జంతువధ నిషేధం ఉండటం తో కబేలా నిర్వహణకు టెండర్లు వేయలేకపోయారు. ప్రత్యామ్నాయంగా 2019ల మెదక్‌కు చెందిన ఓ వ్యాపారి కబేలా నిర్మించి 5 ఏళ్లుగా వస్తున్న ఆదా యాన్ని ఆలయానికి చెల్లించకుండా స్వాహ చేస్తు న్నట్లు ఆరోపణలు ఉన్నాయి. 10 కిలోల వరకు గల మేకను కోసేందుకు 4వందలు, 20 కిలోల వరకు ఉన్న మేకకు 5వందలు, 30 కిలోల బరువు ఉన్న మేకకు 6వందలు, 50 కిలోల వరకు బరువుగల మేకకు 8 వందలు తీసుకోవాలని తీర్మానం చేసినా వ్యాపారి తన ఇష్టారీతిగా భక్తుల ఉంచి డబ్బులను దండుకుంటున్నాడు. కబేలాలో వేయింగ్ మిషన్ ఉన్నా ఏ మేకను, గొర్రెను, కోడిని తూకం చేయ కుండా ఇష్టారీతిగా భక్తులను నుంచి ముక్కుపిండి అధిక మొత్తంలో డబ్బులను వసూలు చేస్తున్నాడని భక్తులు ఆరోపిస్తున్నారు. 150 రూపాయల విలవ చేసే కోడిని కోసేందుకు ఏకంగా 100 రూపాయలు వసులు చేస్తున్నారంటే అవినీతి ఏమేర రాజ్యమేలు తుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 2020 సంవత్సరం నుంచి ఒక మూగ జీవిని కోస్తే ఆల యానికి 50 రూపాయలు చెల్లించాలని నిబంధనలు ఉన్నా అది సైతం సక్రమంగా అమలుకావడం లేదు. కబేలా భవనంపై ఉన్న గదులను సైతం సదరు కాంట్రాక్టర్ అద్దెకు ఇచ్చుకుని వచ్చిన కిరాయిలను తానే స్వాహ చేస్తున్నట్లు సమాచారం.


ఏడుపాయల్లో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న కబేలా

**చర్యలు తీసుకుంటాం : ఈఓ మోహన్‌రెడ్డి...**

నిర్ణయించినధరలకు అనుగుణంగా కబేలా నిర్వా హకుల నుంచి సొమ్మును వసూలు చేస్తాం అని ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి తెలిపారు.ఆలయ టెండర్ల బిజిలో ఉండి కబేలా వైపు దృష్టిని సారించలేక పోయామని, ఇక నుంచి మూగజీవాలు తూకం వేసి రుసములు వసూలు చేసేలా, ఆలయానికి వచ్చే ఆదాయం సక్రమంగా అందేలా తగు చర్యలు తీసుకుంటామని ఈఓ మోహన్‌రెడ్డి వివరించారు.

# మారిన రూట్..!

## -గచ్చిమౌలి టూ ఎయిర్‌పోర్టు మెట్రో ప్లాన్ రద్దు
## -ఇక కొత్త రూట్లో మెట్రో పరుగు



**హైద్రాబాద్, డిసెంబర్ 14 ప్రభాతవార్త**

రాజధాని నగరం పరిసర ప్రాంతాలలో తీవ్ర ప్రభావం చూపే రెండు ప్రధాన ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో రైలు విస్తరణ మార్గాన్ని మార్చడంతో పాటు నగరానికి దూరంగా ఫార్మాసిటీనీ ఏర్పాటు చేయడం. అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన ఫార్మాసిటీ ప్రాంతంలో మెగాటౌన్ షిప్ నిర్మించడం కోసం నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే ఓఆర్ఆర్ చుట్టు టౌన్‌షిప్‌లు నిర్మించడంతోపాటు వాటికి మెట్రోరైల్ కనెక్టివిటీగా మెట్రో రైల్ విస్తరణ ఉండే విధంగా చూడడం కోసం ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం విధి విధానాలను రూపొందించడం కోసం అధికారులకు సూచించారు. ఎయిర్‌పోర్టు మెట్రో ప్రాజెక్టు విషయంలో గత ప్రభుత్వ నిర్ణయాలపై ఆరా తీశారు. పరిమిత అభివృద్ధికి మాత్రమే ఆస్కారమున్న ఓఆర్ఆర్ వెంట జీవో 111 ప్రాంతంలో ఇప్పటికే ఎంతో అభివృద్ధి చెందిన రవాణా వ్యవస్థ ఉందని, మెట్రో ఎలైన్‌మెంట్‌ను రూపొందించడంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాయదుర్గం నుండి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు నిర్మించాల్సిన మెట్రో విస్తరణ టెండర్లను తక్షణమే నిలిపివేయాల్సిందిగా ఆదేశించారు. నగరంలో జనాభా సెంట్రల్, తూర్పువైపు, ఓల్డ్‌సిటీలో ఉందని ఈ వైపు మెట్రో అవసరం ఉందని అభిప్రాయ పడ్డారు. తద్వారా ప్రజలకు మెరుగైన ప్రజా రవాణా వ్యవస్థను అందించినట్లవుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు తెలిపారు. అందుకనితా జాగా ఎంజీబీఎస్ బస్టాండ్ మీదుగా ఫలక్‌నుమా, ఎల్‌బీ నగర్, చంద్రాయణగుట్ట, శంషాబాద్ విమానాశ్రయం మీదుగా ఎలైన్‌మెంట్ రూపొందించడం కోసం ఆదేశాలు జారీ చేశారు. కాగా ఇక్కడ రెండు మార్గాలను పరిశీలించాల్సిందిగా సూచించారు. ప్రభుత్వానికి ఖర్చుతగ్గే విధంగా పరిశీలన ఉండాల్సిందిగా సూచించారు. అలాగే మెట్రోరైల్ మార్గం స్ట్రెయిట్‌గా ఉండడం వల్ల నిర్మాణ ఖర్చు తగ్గుతుందని అధికారులకు తెలిపారు. చంద్రాయణగుట్ట, బార్కాస్, పహడీషరీఫ్, శ్రీశైలం రోడ్డు మార్గాన్ని, రెండవది చంద్రాయణగుట్ట, మైలార్‌దేవ్‌పల్లి, జల్‌పల్లి, ఎయిర్‌పోర్టు పీ7 రోడ్డు మార్గాన్ని ఎంచుకున్నారు. ఈ మార్గాల ద్వారా మెట్రోరైలు అధిక జనాభాకు ఉపయోగపడడంతో ఇతర రవాణా వాహనాలపై వత్తిడి తగ్గుతుందని రాయదుర్గం నుంచి ఎయిర్‌పోర్టు మార్గంపై టెండర్ల ప్రక్రియను నిలిపివేయాల్సిందిగా ఆదేశించారు. శంషాబాద్ నుంచి ఎయిర్‌పోర్టుకు ఓఆర్ఆర్ ఉండడంతో ఈ కారిడార్‌లో మెట్రోలైన్ అనవసరమని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. కాగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రాయదుర్గం నుంచి ఎయిర్‌పోర్టు వరకు మెట్రోలైన్ విస్తరణకు టెంటర్లను కూడా ఆహ్వానించింది. ఈ ప్రాజెక్టుకు దాదాపు రూ. 6వేల 250 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. హెచ్ఎండీఏ నుండి రూ. 6వందల కోట్లు ఇస్తున్నట్లు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఆలోగా ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడంతో టెండర్లను ఖారారు చేయలేకపోయింది. ఇప్పుడు కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో ఎన్నికలకు ముందు పిలిచిన టెండర్‌లను రద్దు చేసి తాజా నిర్ణయాలు తీసుకున్నారు. ఇదిలా ఉండగా మెట్రో మొదటి దశలో ఉన్న ఒప్పందం మేరకు ఓల్డ్ సిటీలోని ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు మెట్రోమార్గాన్ని పూర్తి చేయకపోవడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆరా తీశారు. ఓల్డ్‌సిటీ అభివృద్ధిపై ఇది ప్రభావం చూపిందని అభిప్రాయం వ్యక్తం చేస్తూ దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి సమగ్ర నివేధికను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మరోవైపు ఈస్ట్ వెస్ట్ రోడ్డు కమ్ మెట్రోరైలును మాస్టార్ ప్లాన్‌లో భాగంగా చేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఇందులో నాగోలు నుంచి గండిపేట వరకు ఎంజీబీఎస్ మెట్రోను మూసి కారిడార్‌లో భాగంగా నిర్మించనున్నారు.

**నగరానికి దూరంగా ఫార్మాసిటీ....**

గ్రేటర్ హైదరాబాద్ దగ్గరలో కాలుష్యకారకమైన ఫార్మసిటీని నిర్మించే ప్రతిపాదనను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పటికే కందుకూరు సమీపంలో ఫార్మసిటీ కోసం భూమిని సేకరించారు. ఈ స్థలంలో పర్యావరణహిత మెగా టౌన్‌షిప్ నిర్మాణానికి ప్రణాళిక రూపొందించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. కాలుష్య కారకమైనవి నగరానికి దగ్గరగా ఉండకూడదని అభిప్రాయపడ్డారు. ఫార్మాసిటీనీ నగరానికి దూరంగా ఏర్పాటు చేయాలని అధికారులక తెలిపారు. ఇక్కడ నిర్మించే మేగాసిటీకి ఎయిర్‌పోర్టు నుంచి శ్రీశైలం రోడ్డులోని తుక్కుగూడ మీదుగా కందుకూరుకు మెట్రోరైలును అనుసంధానించాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలో 40శాతం పట్టణీకరణ ఉందని, మరింత అభివృద్ధి చెందుతున్న కారణంగా ఓఆర్ఆర్ చుట్టు శాటిలైట్ టౌన్‌షిప్‌లను అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. రానున్న రోజుల్లో ఇక్కడ 2నుంచి 3 కోట్ల జనాభా ఆశ్రయం పొందే అవకాశం ఉందన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. హైద్రాబాద్‌కు ప్రపంచ నగరంగా అభివృద్ధి చెందేందుకు అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. అందుకని నగరంతో పాటు పరిసర ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.

## రాజకీయ నాయకులకు వినూత్న వ్యూహాలు అందిస్తాం : విధాత

**సైఫాబాద్, డిసెంబరు 14 ప్రభాతావార్త:** ప్రస్తుతం రాజకీయ ఎన్నికల ప్రచారంలో అనేక మార్పులు వస్తున్న నేపథ్యంలో సరికొత్త పద్దతులతో దక్షిణ భారతదేశంలో కొత్త ప్రమాణాలు నెలకొల్పి వినూ త్న వ్యూహాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించడానికి తమ సంస్థ నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిందని విధాత కన్సల్టింగ్ తెలిపింది. ఈ మేరకు గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆ సంస్థ ప్రతినిధులు జనగాం రాజ్, ప్రశాంత్, సాయికిరణ్ తదితరులు మాట్లాడుతూ నియోజకవర్గాల్లో ని ప్రజల సమస్యలపై అధ్యాయనం చేసి, అమలు జరగడానికి సూచనలు అందిస్తూ, ఎప్పటికప్పుడు ప్రచారంపై ఎత్తులు వేస్తూ రాజకీయ నాయకులకు విశేషమైన సేవలు అందించడానికి సిద్దంగా ఉన్నామన్నారు. ముఖ్యంగా రాబోయే ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ ఎన్నికల్లో నాయకులకు ప్రచార నిర్వహణ, వ్యూహ్ రచన, నాయక త్వం పెంపొందించే వ్యూహం, కార్యాలయం నిర్వహణ, డిజిటల్ ప్రచా రాలు, సోషల్ మీడియా నిర్వహణ, అధునిక సాంకేతిక పరిజ్ఞానం, నకిలీ ఓట్లు గుర్తింపు, పోల్ మేనేజ్‌మెంట్, ఎన్నికల కార్యాలయాల నిర్వహణ చేపడతామని వివరించారు.

## ఎమ్మెల్యే పద్మరావు గౌడ్‌కు ఘనసన్మానం


**మెట్టుగూడ, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**

బీఆర్ఎస్ మెట్టుగూడ డివిజన్ అధ్యక్షుడు ఎ.ఆర్.కృష్ణ ఆద్వర్యంలో సికింద్రాబాద్ ఎమ్మెల్యేగా ముచ్చటగా మూడోసారి ఘనవిజయం సాధించిన పద్మారావు గౌడ్‌కు శాలువాకప్పి ఘనంగా సన్మానించా రు. ఈ సందర్భంగా ఏఆర్.కృష్ణ మాట్లాడుతూ నియోజక వర్గంలో ని అన్ని డివిజన్ల అభివృద్ధికి ఆయన ప్రత్యేక చర్యలు తీసుకున్నారని అందుకోసం పజ్జన్నను ప్రజలకు మరో సారి భారీ మెజార్టీతో గెలిపించారని పేర్కొన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సంక్షేమం, అభివృద్ధి కోసం ఆయన కృషి చేయడం జరిగిందన్నారు. 50ఏండ్లలో ఎవరు చేయలేని అభివృద్ధి పనులను కేవలం తొమ్మిది ఏళ్లలో చేసి చూపించిన ఘనత పద్మారావుగౌడ్‌కు మాత్రమే దక్కిందన్నారు. మరింత అభివృద్ధి కోసం తిరిగి పద్మారా వుగౌడ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవడానికి అభిమానులు, బీఆర్ ఎస్ శ్రేణులు, ప్రజలు చేసిన కృషిని మరువలేమన్నారు. ఆయన అందరికి తగిన గుర్తింపునిస్తారని చెప్పారు.

# నామినేటెడ్ పదవుల కోసం

# ఆశావహుల ఎదురుచూపులు

## -సిఎం రేవంత్ ప్రసన్నం చేసుకునే పనిలో నేతలు



**హైదరాబాద్, డిసెంబరు 14 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో కొత్త సర్కార్ కొలువు దీరింది. పదేళ్లగా పదవుల కోసం ఎదురుచూస్తున్న కాంగ్రెస్ నేతలు ఇక నామినేటెడ్ పోస్టుల కోసం పరుగులు మొదలు పెట్టారు. గత బిఆర్ఎస్ సర్కార్‌లో కార్పొరేషన్ చైర్మన్లుగా అత్యధికంగా నగరవాసులకు దక్కించుకోగా, ఇదే తరహాలో రేవంత్‌రెడ్డి సర్కార్‌లోనూ గ్రేటర్ హైదరాబాద్‌కు ప్రాధాన్యత ఉంటుందని ఆరాటపడుతున్నారు. మంత్రులతో పాటు రాష్ట్ర స్థాయి, ఢిల్లీలో తమకున్న పరిచయాలతో ఆశావాహులు తెగ పావులు కదుపుతున్నారు.

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 24 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానం కూడా సొంతం చేసుకోలేకపోయింది. ఇక్కడ బిఆర్ఎస్ 16 స్థానాల్లో, ఎంఐఎం 7, బిజెపి ఒక్క స్థానంతో సరిపెట్టుకోగా, గ్రేటర్‌లో కాంగ్రెస్ పూర్తిగా తుడిచిపెట్టుకొనిపోయింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఈ పరిస్థితి ఉండడం ఆపార్టీకి మింగుడుపడడం లేదు. దీంతో ఇక్కడ పార్టీని బలోపేతం చేయడంతో పాటు గ్రేటర్ నేతలకు కీలకమైన పదవులు లభించే అవకాశాలు లేకపోలేదు. ఈ నేపథ్యంలో రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో గ్రేటర్ నుంచి ప్రాతినిధ్యం లేకుండా పోయింది. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మల్కాజ్‌గిరి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి ఓటమి చెందిన మైనంపల్లి హనుమంతరావుకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించి మంత్రివర్గంలో తీసుకుంటారని ప్రచారం జరుగుతోంది. నాంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి గెలుపు అంచులవరకు వెళ్లిన కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు ఫిరోజ్‌ఖాన్‌కు కీలక పదవి దక్కే అవకాశాలు లేకపోలేదు. మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చెందిన పార్టీ అభ్యర్థులు, ఎన్నికల్లో టికెట్ దక్కని నేతలు, సీనియర్ కాంగ్రెస్ నేతలు ఒక్క ఛాన్స్ అంటున్నారు. పిసిసి ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్, పిసిసి కార్యదర్శి లక్‌పతి యాదగిరిగౌడ్, యూత్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.అనిల్ కుమార్‌యాదవ్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బలమూరి వెంకట్, యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మోతె రోహిత్, ఖైరతాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్ తదితరులు ఎన్నో ఏళ్లుగా పార్టీకి సేవలందిస్తున్న నాయకులు ఇప్పుడు తమ పార్టీ అధికారంలోకి రావడంతో ఇక పదవుల కోసం పరుగులు పెడుతున్నారు.

ఇటీవల బిఆర్ఎస్ ప్రభుత్వంలో నియమించిన 54 కార్పొరేషన్ చైర్మన్లను తొలగించింది. కేబినెట్ హోదా కలిగిన పదవులతో పాటు జిల్లా స్థాయి కార్పొరేషన్లు, మార్కెట్ కమిటీలు, దేవాలయాల కమిటీలు..అనేకం ఉన్నాయి. రాష్ట్ర స్థాయి కేబినెట్ హోదా కలిపి కార్పొరేషన్ చైర్మన్ పదవుల కోసం ఇప్పుడు కాంగ్రెస్ లీడర్లుల అనేక మంది పోటీ పడుతున్నారు. వివిధ సమీకరణలతో ఒక్క ఛాన్స్ అంటున్నారు. పార్టీ కోసం శ్రమించిన వారు వేట ముమ్మరం చేశారు. వారిలో ఒసి, బిసి, ఎస్సీ, ఎస్టీ సమీకరణలతో ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇప్పటికే ప్రభుత్వం నామి నేటెడ్ పోస్టులపై దృష్టిపెట్టింది. దీంతో ఆశావా హులు తమ ప్రయత్నాలను మరింత ముమ్మరం చేశారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌లోనూ గ్రేటర్ హైద రాబాద్‌కు నామినేటెడ్ పోస్టుల్లో పెద్దపీట వేస్తారా? గ్రేటర్ నేతలకు ఎంత మందికి పోస్టులు దక్కుతాయే తెలియాలంటే మరికొంత కాలం వేచి ఉంచాల్సిందే.



# మరో 5 మార్గాల్లో విమానాశ్రయానికి ఆర్టీసి బస్సులు

**హైదరాబాద్, డిసెంబరు 14 ప్రభాతవార్త**

శంషాబాద్ విమానాశ్రయానికి ఇప్పటికే 40కి పగైఆ ఏసీ ఎలక్ట్రిక్ బస్సులు నగరం నలువైపుల నుంచి నడుస్తుండగా..మరో ఐదు రూట్ల నుంచి నాన్ ఏసీ బస్సులు నడపనున్నట్లు టిఎస్ఆర్టీసి గ్రేటర్ హైదరాబాద్ జోన్ ప్రకటించింది. శుక్రవారం నుంచి కొత్త సర్వీసులు అందుబాటులోకి రానున్నాయని వివరించారు. ఈ బస్సుల్లో సాధారణ టికెట్ ధరలే ఉంటాయని, మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చునని గ్రేటర్ జోన్ ఈడీ వెంకటేశ్వర్లు తెలిపారు.

-రూట్ నంబర్ 295ఏ: కేపీహెచ్‌బి మెయిన్ రోడ్డు-రాజీవ్‌గాంధీ విమానాశ్రయం వద్ద నాలుగు ఆర్డినరీ బస్సులు వేశారు.

-రూట్ నంబర్ 229/95ఏ: సుచిత్ర-విమానాశ్రయం మధ్య ఐదు మెట్రో ఎక్స్‌గ్రెస్‌లు నడపనున్నారు.

-రూట్ నంబర్ 3కె/95 ఏ ఈసీఐఎల్ క్రాస్ రోడ్డు-విమానాశ్రయం మధ్య నాలుగు మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసులు తిప్పనున్నారు.

-రూట్ నంబర్ 303 బస్సు కొండాపూర్-విమానాశ్రయం మధ్య నాలుగు సిటీ ఆర్డినరీ సర్వీసులను అందుబాటులోకి తెచ్చారు.

-రూట్ నంబర్ 90 ఎల్/251 ఏ బస్సు సికింద్రాబాద్-విమానాశ్రయం మధ్య నాలుగు మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసులు నడపనున్నారు.

**సికింద్రాబాద్-పటాన్‌చెరు మధ్య ఏసీ బస్సులు..**

సికింద్రాబాద్-పటాన్‌చెరు మధ్య మెట్రో ఎలక్ట్రిక్ ఏసీ బస్సులను టిఎస్ ఆర్టీసి గ్రేటర్ హైదరాబాద్ జోన్ ప్రవేశపెట్టింది. రూట్ నంబర్ 219తో 8 బస్సులు ఈ మార్గంలో శుక్రవారం నుంచి నడుస్తాయి. ప్రతి 24 నిమిషాలకు ఓ బస్సు అందుబాటులో ఉంటుందని ఈడీ వెంకటేశ్వర్లు వెల్లడించారు. సికింద్రాబాద్ నుంచి ఉదయం 6,10, పటాన్‌చెరు నుంచి ఉదయం 7.45కి మొదటి బస్సు ఉంటుంది.

# వైకుంఠ ద్వార దర్శనానికి ముస్తాబవుతున్న శ్రీవారి ఆలయం

**-23న వైకుంఠ ద్వార దర్శనం**

**చిక్కడపల్లి, డిసెంబరు 14 ప్రభాతవార్త:**



శ్రీవారి ఆలయం ముఖద్వారం

హిందువుల ముఖ్యమైన పండుగలలో వైకుంఠ ఏకాదశి(ముక్కోటి ఏకాదశి) ముఖ్యమైన పండుగ. ఈ పర్వదినోత్సవాన్ని ఎంతో పవిత్రమైన దినంగా భావిస్తారు. కాలపరిగణంలో తెలుగువారిది చాంద్రమానం. వైకుంఠ సౌరమాన ప్రకారం జరిపే పండుగ. కర్కాటక సంక్రమణం (దక్షిణా యణ) మకర సంక్రమణం (ఉత్త రాయణం) తదితర పర్వదినాల వలె ఇది కూడా సౌరమానాన్ని అ నుసరించి జరిపే పండుగలలో ఒకటి. ధనురాశిలోకి రవి ప్రవేశం చిన తర్వాత వచ్చే శుద్ధ ఏకాదశి వైకుంఠ ఏకాదశి. ఇది మార్గశిర మాసంలో కాని పుష్యమాసంలో కాని వస్తుంది. వైకుంఠ ఏకాదశి రోజున శ్రీమన్నా రాయణుని ఉత్తర ద్వారం నుంచి కూడా సేవించుకుంటారు. ఈ ఒక్క ఏకా దశి మూడు కోట్ల ఏకాదశులతో సమానమైన ఫలితం ఇస్తుందని పెద్దల వచ నము. ఈ రోజు శ్రీమన్నారాయణుని దర్శించిన వారికి పునర్జన్మలేదని శాస్త్ర ప్రమాణము. అటువంటి రోజున గోదాదేవి రచించి ఆలపించిన 'తిరు ప్పావై'లోని ముప్పది పాశురాలు కూడా చాలా విశిష్టమైనవి. అందులో 27వ పాశురం 'కూడారై' పాశురం చాలా విశిష్టతను పొందినదని పెద్ద వచనము. ఈ కూడారై నాడు గోదాదేవి తాను చేసే వ్రతాంగముగా ఈనాడు '108' గంగాళాల పాయసాన్నాన్ని భగవానునికి నివేదన చేసింది. నాటి నుంచి 27వ పాశురమైన 'కూడారై' రోజున శ్రీ వైష్ణవాలయాలలో పాయసాన్నాన్ని ఉత్సవాంగముగా నివేదన చేస్తారు. ఈ రోజు శ్రీమన్నారాయణుని ఉత్తర ద్వారంలో సేవిస్తేనే పునర్జన్మ ఉండదని శాస్త్ర ప్రవచనము. అంతేకాకుండా ఈ ఉత్సవంలో పాల్గొన్న వారికి ఆయురారోగ్యం, ఐశ్వర్యములతో పాటు, పెళ్లికాని వారికి (కుజదోషం, కాలసర్పదోషం, నాగదోషం) ఈతి బాధలలో ఉన్నవారికి ఈ ధనుర్మాస వ్రతాన్ని ఆచరిస్తే సత్ఫలితాలు, మనోభీష్టి సిద్ధి తప్పక కలుగుతుందని వేదపండితులు పేర్కొంటున్నారు. ఈ మహత్తరమైన చరిత్ర ఉన్న ఈ రెండు పండుగలు ఒకేసారి రావడంతో భక్తుల ఆనందానికి అవధులు లేకుండాపోతున్నాయి. ఈ ఉత్సవంలో భక్తిప్రపత్తులతో పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొనేందుకు తండోతతండాలుగా రావడానికి ఉత్సాహం చూపుతున్నారు. ఇందులో భాగంగా చిక్కడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయం ఇప్పటికే ఈ రెండు విశిష్టతలు తెలుసుకున్న భక్తులు పెద్దసంఖ్య లో హాజరయ్యే అవకాశం ఉంది.

**వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు శ్రీవారి ఆలయం సిద్ధం**

కాగా ధనుర్మాసోత్సవాలో భాగంగా 2023 డిసెంబరు 23న ముక్కోటి ఏకాదశి మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం వ్యవస్థాపక వంశీయుడు జి.శ్రీనాథ్‌గౌడ్, సహాయ కమిషనర్ రామాంజనేయులు వివరించారు. 23న ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం 5 గంటల నుంచి భక్తులకు వైకుంఠ ద్వారదర్శనం ఉం టుందన్నారు. 23 నుంచి 27వరకు రాపత్తు ఉత్సవాలు, 27న రాత్రి ఏడు గంటలకు నమ్మాళ్వార్ పరమ పదోత్సవం ఉంటుందన్నారు. 2024 జన వరి 11న ఉదయం ఐదున్నర గంటలకు కుడారై ఉత్సవం ఉంటుందని, 14న భోగి పండుగ సందర్భంగా రాత్రి ఏడు గంటలకు గోదా సమేత రంగ నాథస్వామి వారి కల్యాణం ఉంటుందని, 15న మకర సంక్రమణ పర్వదినో త్సవం సందర్భంగా ఉత్తరాయ పుణ్యకాలం ఉంటుందన్నారు. 16న కనుమ పండుగ సందర్భంగా ఉదయం 11 గంటలకు గోదాఅమ్మవారి కరినోము ఉత్సవాలుంటాయని, భక్తులు పెద్దసంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించాలన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామి కృపకు పాత్రులు కావాలన్నారు. వైకుంఠ ద్వారదర్శనం సందర్భంగా భక్తుల కు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయం అధికారులు వెల్లడించారు.

**భారీపోలీసు బందోబస్తు**

కాగా వైకుంఠ ద్వారదర్శనాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ సీతయ్య వివరించారు. ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్న కారణంగా ఈ ఏర్పాట్లు చేశామని వివరించారు.

# కన్నీరు తెప్పిస్తున్న ఉల్లి, వెల్లుల్లి

## -గణనీయంగా పెరిగిన ధరలు

**ముషీరాబాద్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:**

ఉల్లిగడ్డ కొన్నాక తరుగుతూ ఉంటే కన్నీరు రావటం సహజం కానీ నేడు మార్కెట్‌లో ఉల్లి, వెల్లుల్లి కొనాలి అంటేనే పేదల కళ్ల నుండి నీరు వస్తోంది. ఉల్లి చేసిన మేలు తల్లి కూడా చేయదు అనే సామెత అక్షరసత్యం అని నమ్మే మన తెలుగువారు ఉల్లి, వెల్లుల్లి లేనిదే ఏ వంట కూడా చేయలేరు అనటంలో ఎటువంటి సందేహం లేదు. అటువంటి ఉల్లి, వెల్లుల్లి ధరలు ఆకాశాన్నంటుతూ ఉండటంతో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గతంలో కిలో రూ.20 ఉండే ఉల్లి ధర గత మూడు నెలలుగా పెరుగుతూ, తగ్గుతూ నేడు కిలో 60 రూపాయలకు చేరింది. అదే విధంగా వెల్లుల్లి ధర రెండు నెలల క్రితం కిలో 150, 200 రూపాయలు ఉండగా నేడు కిలో వెల్లుల్లి ధర రూ.350 కు పెరిగింది.

అకాల వర్షాల కారణంగా పంట దెబ్బతిని, వెల్లుల్లి ధరలు ఈ విధంగా పెరిగాయంటున్నారు వ్యాపారులు. ముఖ్యంగా వెల్లుల్లి అధికంగా పండించే రాజస్థాన్‌లో సైతం వెల్లుల్లి ధరలు పెరుగుతూ ఉండటంతో దీని ప్రభావం దేశ వ్యాప్తంగా పడిందని భావిస్తున్నారు. ధరలు పెరగటంతో మండీలకు వెల్లుల్లి రాక తగ్గింది. సహజంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ ప్రాంతంలో వెల్లుల్లి ధరలు కాస్త ఎక్కువగానే ఉంటూ ఉంటాయి. కానీ ఈసారి గణనీయంగా ధరలు పెరగటంతో కొత్త పంట వచ్చినప్పటికీ ధరలు ఎంత వరకు తగ్గుతాయో వ్యాపారులు సైతం చెప్పలేమంటున్నారు.



ఉల్లి, వెల్లుల్లి ధరల ప్రభావం హోటళ్లపై కూడా పడే అవకాశం ఉంది. నగరంలో లక్షలాది మంది విద్యార్థులు, నిరుద్యోగులు నిత్యం హోటళ్లమీద, పీజీల మీద ఆధారపడుతూ ఉంటారు. ఈ ఉల్లి, వెల్లుల్లి ధరల పెరగటంతో వాటిని విరివిగా ఉపయోగించే హోటళ్లు, పీజీలు సైతం ధరలను పెంచే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని, పేదలకు భారంగా తయారవుతున్న ఉల్లి, వెల్లుల్లి ధరలను నియంత్రించాలని పేద, మధ్యతరగతి ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సికింద్రాబాద్ ఎమ్మెల్యేగా పద్మారావు గౌడ్ ప్రమాణస్వీకారం

**సికింద్రాబాద్, డిసెంబర్ 14 ప్రభాతవార్తః**

సికింద్రాబాద్ ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో ఎన్నికైన తీగుళ్ల పద్మారావు గౌడ్ గురువారం అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశారు. ఎమ్మెల్యేగా పద్మారావు గౌడ్ ప్రమాణం చేయడం నాలుగోసారి, ప్రోటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ పద్మారావు గౌడ్‌తో ప్రమాణం చేయించారు. 2014 నుంచి వరుసగా మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికై సికింద్రాబాద్‌లో హ్యాట్రిక్ సాధించిన పద్మారావు గౌడ్ తొలుత 2004లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అప్పటి ఎన్నికల్లో ఆయన 3067 ఓట్ల మెజారిటీ లభించింది. అనంతరం 2014లో 25వేల 979, 2018 ఎన్నికల్లో 45వేల 470 ఓట్ల మెజారిటీ రాగా 2023 ఎన్నికల్లో 45వేల 240 మెజారిటీ లభించింది.

## ఉద్యోగం పేరుతో రూ. 56వేలు మోసపోయిన యువతి

### -తుకారంగేట్ పోలీసులకు ఫిర్యాదు

**అడ్డగుట్ట, డిసెంబర్ 14 ప్రభాతవార్త:** జాబ్ పేరిట ఓ యువతిని మోసం చేసి రూ. 56వేలు కాజేసిన సంఘటన తుకారంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈస్ట్ మారేడ్‌పల్లికి చెందిన సింధు (24)కు వారం రోజుల కిందట గుర్తు తెలియని వారు ఫోన్‌చేసి తాము నౌక్రి డాట్ కామ్ నుంచి మాట్లాడుతున్నామని, బైజూస్‌లో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి అప్లికేషన్ ఫామ్ కోసం రూ. 3వేలు కట్టించుకున్నారు. అనంతరం ఇంటర్వ్యూ తీసుకొని సెలెక్ట్ అయినట్లు చెప్పి డాక్యుమెంట్ వెరిఫికేషన్ కోసం రూ. 8వేలు కట్టించుకున్నారు. అదే విధంగా ల్యాప్‌టాప్ కోసం కూడా అనిచెప్పి మరికొంత సొమ్ము చెల్లించుకున్నారు. ఏదో విధంగా చెప్పి డబ్బులు కట్టించుకుంటున్నారు కాని ఉద్యోగానికి సంబంధించిన ఎటువంటి వివరాలు చెప్పకపోవడంతో మోసపోయానని ఆలస్యంగా గ్రహించి గురువారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



తెలంగాణ పర్యాటక శాఖ ,భారత నౌకాదళం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నేవీ బ్యాండ్ ప్రదర్శించిన దృశ్యం

# భర్త కళ్లెదుటే భార్య ఆత్మహత్య

- ఉన్మాదిగా మారిన భర్త
- ఫోన్‌తో వీడియో తీసిన వైనం
- రిమాండ్‌కు తరలించిన పోలీసులు

**మెహిదీపట్నం, డిసెంబర్ 14, ప్రభాతవార్త :**

భర్త కళ్లెదుటే భార్య ఆత్మహత్యకు పాల్పడుతున్న సంఘటనను వీడియోతీసి ఆనందించాడు ఓ భర్త. కన్న బిడ్డలు సైతం ఏడుస్తున్నా కనికరించలేదు. నిత్యం మద్యం తాగి ఉన్మాదిగా మారిన భర్త వేదింపులు తాళలేక మహిళ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆసీఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇన్‌స్పెక్టర్ జి. వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..ఆసీఫ్‌నగర్ సయ్యద్ అలీగూడకు చెందిన షేక్ రసూల్ (39)కు ఇద్దరు భార్యలు. నాలుగు సంవత్సరాల క్రితం రెండవ భార్య అయిన అర్షాబేగం (22)ను ప్రేమించి పెళ్లి చేసుకోగా వీరికి ఇద్దరు పిల్లలు. రెండవ భార్యను పెళ్లి చేసుకోవడంతో మొదటి భార్య తన తల్లిదండ్రులు ఉంటున్నటువంటి టప్పాచబుత్రలో ఉంటూ జీవనం కొనసాగిస్తుంది. ఈమెకు నలుగురు సతానం. షేక్ రసూల్ మాత్రం రెండవ భార్య వద్దనే ఉంటూ కార్పెంటర్‌గా పనిచేస్తూ తన రెండు కుటుంబాలను పోషిస్తున్నాడు. గత కొంతకాలంగా మద్యానికి బానిసైన షేక్ రసూల్ రెండవ భార్య అర్షాబేగంను వేదించసాగాడు. గత కొద్ది రోజులుగా వేధింపులు ఎక్కువ కావడంతో అర్షాబేగం తన భర్తను మద్యం తాగవద్దంటూ బ్రతిమిలాడింది. అయినా వినకుండా మద్యం తాగివస్తుండడంతో ఈనెల 11న భర్తతో అర్షాబేగం గొడవకు దిగి ఉరివేసుకుంటానని బెదిరించింది. బెదిరింపులను లెక్కచేయకుండా నీవుచస్తే మొదటి భార్య వద్దకు వెళ్తానని షేక్ రసూల్ భార్యను బెదిరించాడు. అర్షాబేగం తన చీరెతో ఫ్యానుకు ఉరివేసుకుంటుంగా భర్త ఆపక పోగా మద్యం మత్తులో తన వద్ద ఉన్నటువంటి సెల్ ఫోన్‌లో వీడియో తీస్తూ ఆనందించాడు. భార్య మృతి చెందిన విషయాన్ని గమనించిన భర్త తన బావమరిదికి ఫోన్ చేసి చెప్పడంతో కుటుంబ సభ్యులు ఇంటికి చేరుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు షేక్ రసూల్ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## ఎబివిపి టెక్నికల్ సెల్ కన్వీనర్‌గా రాకేష్ యాదవ్

**మొయినాబాద్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:** ఎబివిపి తెలంగాణ రాష్ట్ర టెక్నికల్ సెల్ కన్వీనర్‌గా దేవరాల రాకేష్ యాదవ్ నియమితులయ్యారు. ఢిల్లీలో జరిగిన 69వ జాతీయ మహాసభల్లో తనను టెక్నికల్ సెల్ కన్వీనర్‌గా నియమించినట్లు ఆయన గురువారం తెలిపారు. ఈ సందర్భంగా రాకేష్ యాదవ్ మాట్లాడుతూ ఇంత పెద్ద బాధ్యత తనపై నమ్మకంతో అప్పగించినందుకు తెలంగాణ రాష్ట్ర శాఖకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాలలు, ఇంజినీరింగ్ విద్యార్థుల సమస్యల పట్ల నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

## రైతు సేవలకే ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**తాండూరు ఆర్‌డిఓ శ్రీనివాస్‌రావు**



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డిఓ

**పెద్దేముల్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** రైతులందరికి మద్దతు ధర అందించాలనే ఉద్దేశంతో అన్నదాతలకు అందుబాటులో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తాండూరు ఆర్‌డిఓ శ్రీనివాస్‌రావు అన్నారు. గురువారం పెద్దేముల్ మండలంలోని మన్‌సాన్‌పల్లి, మంబాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆర్‌డిఓ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వం ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చూసుకోవాలని సూచించారు. తహసిల్దార్ కిషన్, ఆర్ఐ రాజురెడ్డి మండల వ్యవసాయ అధికారి నసీరుద్దిన్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

**పెద్దేముల్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** బాధిత కుటుంబాలకు పెద్దేముల్ ఎఫ్ఎస్‌సిఎస్ ఛైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి బాసటగా నిలిచి వారిని ఆదుకోవడం అభినందనీయమని విష్ణు అన్న యువసేన సభ్యులు పర్యాద రవికిరణ్, మేకల రాములు, రత్నప్ప, అనిల్, ఉదయ్, జైపాల్, మల్లేష్, ప్రవీన్, రాములు, సమ్మప్ప, మాణెప్ప తదితరులు అన్నారు. పెద్దేముల్ గ్రామానికి చెందిన మాలే నర్సిములు కూతురు మాలే నవనీత అనారోగ్యంతో మృతిచెందడంతో ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, విష్ణు అన్న యువసేన సభ్యుల ద్వారా రూ. 5 వేలు బాధిత కుటుంబానికి గురువారం అందజేసారు.

## కాళికా దేవి గుడి నిర్మాణానికి భూమిపూజ

**తలకొండపల్లి డిసెంబరు14,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కాళిక దేవి గుడి నిర్మాణ చేస్తానని జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ హామీ ఇచ్చారు.ఈ మేరకు గురువారం కాళీదేవి గుడి నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత జ్యోతయ్య,సింగిల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ యాదవ్,వార్డు మెంబర్స్ నూకం కోటేశ్వర్ ముదిరాజ్, శ్రీను, వెంకటయ్య, స్వరూప,దశరథ,ఎఎంసి డైరెక్టర్ శేఖర్,కో ఆప్షన్ మెంబరు వెంకటయ్య,పాండు నర్సింహా,వెంకటేష్ యాదవ్,డాక్టర్ రవి,మల్లేష్,కిష్టయ్య,కుమార్,శేఖర్,రమేష్, జంగయ్య,శేఖర్, కిరణ్, ప్రవీణ్,శంకరయ్య,అంజయ్య,దీప్ల,తదితరులు పాల్గొన్నారు.

## వైద్యానికి బాల్యమిత్రుల సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న బాల్యమిత్రుల బృందం

**ఆమనగల్లు, డిసెంబర్14, ప్రభాతవార్త:** బాల్యమిత్రుని కుటుంబసభ్యులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కుంటూ, ఆర్థిక సమస్యలతో సతమతమవుతుండగా, బాల్యమిత్రుల బృందం ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచింది. వివరాలలోకి వెళితే...ఆమనగల్లు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 1998-99 విద్యా సంవత్సరానికి చెందిన రవికి ఇద్దరు సంతానం ఉన్నారు. వారు ఒకరు చెవిటి, మరొకరు మూగ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. దీంతో తల్లిదండ్రులు వైద్యం అందించేందుకు కృషి చేస్తుండగా ఆర్థిక సమస్యల పరిస్థితులు ఇబ్బందులు పెడుతున్నాయి. విషయం తెలుసుకున్న నాటి బాల్య మిత్రుల బృందం కొంత సొమ్ము పోగు చేసుకున్నారు. ఈమేరకు గురువారం బాల్యమిత్రులు రవి నివాసానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం సమకూర్చున్న 36800 నగదును అందజేశారు. నగదును అందజేసిన వారిలో సయ్యద్ షరీఫ్, కోటి, దేవరకొండ నగేశ్, దంతాల సురేష్, సత్యంసింగ్ తదితరులు ఉన్నారు.

## పరిశుభ్రతపై అవగాహన

**ఆదిభట్ల డిసెంబరు14,ప్రభాతవార్త :** ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ అధికారులు పరిసరాలు పరిశుభ్రత అంశాలపై ప్రతి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఇందులో భాగంగా మంగళ్‌పల్లి పటేల్ గూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను మున్సిపాలిటీ పరిధిలోని పరిసరాలను శుభ్రం చేయించారు.మన చుట్టు పక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరూ ఈ పరిశుభ్రతను తమ వ్యక్తిగత బాధ్యతగా స్వీకరించాలని అధికారులు పేర్కొన్నారు.ఈ పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమంలో గ్రామంలోని వివిధ నాయకులు,ప్రజలు సైతం పాల్గొనడం ఆనందకరమని మున్సిపాలిటీ అధికారులు పేర్కొన్నారు.

## ఘనంగా వికలాంగుల దినోత్సవం



వికలాంగులను సన్మానిస్తున్న అధికారులు,ప్రజాప్రతినిధులు

**యాచారం డిసెంబరు14,ప్రభాతవార్త :** యాచారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కొప్పు సుకన్య భాషా ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన వికలాంగులను శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు,పలువురు వికలాంగులు,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పలకు అన్నదానం మహాధానం

**షాబాద్, డిసెంబర్ 14, ప్రభాతవార్త :**

షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ గ్రామంలో గత 27రోజులుగా అయ్య ప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమం గురువారం 28వ రోజు హైతాబాద్ ఎంపీ టీసీ పొన్న జయమ్మవెంకట్‌రెడ్డి అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో గురుస్వామి గోపాల్‌రెడ్డి, పొన్న సన్నిరెడ్డి, అయ్యప్ప స్వాములు ఉన్నారు.



# విద్యా, వైద్యం కోసం అమెజన్ వెబ్ సర్వీసెస్ కృషి చేయడం హర్షనీయం



విద్యార్థుల కోసం భోజనం టేబుల్స్‌ను అందజేస్తున్న అమెజన్ ప్రతినిధులు

**షాబాద్, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** విద్యార్థులు ఉత్తమైన ఫలితాలు సాధించాలంటే పాఠశాలలో మెరగైన మౌలిక సదుపాయాల వసతులు ఉండాలని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ అదనపు డైరెక్టర్ రమణకుమార్ అన్నారు. షాబాద్ మండల పరిధిలోని తెలం గాణ మోడల్ స్కూల్‌లో అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఆధ్వర్యంలో కన్సర్న్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన మౌలిక వసతులను ఎడబ్ల్యూఎస్ డేటా సెంటర్ ప్లానింగ్ అండ్ డెలివరీ వైస్ ప్రెసిడెంట్ కెర్రీ, ఎంపీడీవో అనురాధ, ఎంఈవో శంకర్‌రాథోడ్‌లతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడు తూ.... విద్యా,వైద్యం కోసం అమెజాన్ వెబ్ సర్వీస్ ఎంతో ఖర్చు చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే తెలంగాణ మోడల్ స్కూల్ కార్పోరేట్ విద్యాలయాలకు ధీటుగా సంస్థ మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. ప్రచారానికి పోకుండా సమాజా సేవ కోసం కోట్ల రూపాయాలు ఖర్చు చేస్తున్న అమెజాన్ వెబ్ సర్వీస్ అందిస్తున్న సేవలను వారు కొనియాడారు. ఈకార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీవాచ్య, అమెజన్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



సమాశంలో పాల్గొన్న మేనేజర్, వ్యాపారస్తులు

## వ్యాపారస్తుల సహకారం కావాలి : హెచ్‌డిఎఫ్‌సీ మేనేజర్

**శకర్‌పల్లి, డిసెంబరు 14, ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మునిసిపాల్‌లోని హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంకులో గురువారం గెట్‌టుగెదర్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బ్రాంచి మేనేజర్ ఎండి శకీల్ అహ్మద్ మాట్లాడుతూ వ్యాపారస్తుల అందరి సహకారం కావాలని, అందరికోసం మేము మా బ్యాంక్ తరపున ఎలాంటి సేవలు అందించడానికైనా మేము ముందంజలో ఉంటామని అన్ని రకాల లోన్లు హోమ్‌లోన్లు, కార్ లోన్లు, అగ్రికల్చర్‌లోన్లు మరియు ఓడి ఏసీలను మా బ్యాంక్ నియామకాలకనుగుణంగా మీకు సేవలు అందిస్తామని అలాగే మీరందరు కూడా మా సేవలను వినియోగించుకోవాలని మా బ్యాంక్ అభివృద్ధిలో మీ భాగస్వామ్యం కావాలని కోరారు. వ్యాపారస్తులు మాట్లాడుతూ మాకు బ్యాంక్‌నుంచి మంచి రెస్పాన్సుందని భవిష్యత్తులో హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంకు వారికి మా శాయశక్తుల తోడ్పాటు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు ఎండీ జాకీర్, శివకుమార్, వీరేశం, చంద్రకుమార్ , వేనుగోపాల్, రవికుమార్, సత్యనారాయణ, వినోద్, పూర్ణచందర్, గంగేటి రాజు, మరియు బ్యాంక్ సిబ్బంది సతీష్, రాకేశ్‌గౌడ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలలో పనులు ముమ్మరం చేయాలి

**సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి**



అధికారులతో కలిసి నర్సరీ స్థలాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్ లక్ష్మి నరసింహారెడ్డి

**కడ్తాల్,డిసెంబరు 14 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి సంవత్సరం తెలంగాణకు హరితహారం కార్యక్రమంతో మొక్క నాటే కార్యక్రమం యజ్ఞంలా కొనసాగుతుందని కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహారెడ్డి అన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో నర్సరీ ఏర్పాటు కోసం మండల పంచాయతీ అధికారి మధుసూదనాచారితో కలిసి స్థల పరిశీలన చేశారు. పల్లె ప్రకృతి వనం ప్రాంగణంలో ఉన్న స్థలం నర్సరీకి అనుకూలంగా ఉందని ఎంపిఒ తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ నర్సరీ పనులు వేగిరం చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. 2024 సంవత్సరానికిగాను 11 వేల మొక్కలు నాటడమే లక్ష్యంగా ప్రభుత్వం నుండి సూచనలు అందాయని తెలిపారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమంతో వాతావరణంలో సమతుల్యత మెరుగై వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి రాఘవేందర్, నాయకులు గురిగిళ్ల రామచంద్రయ్య, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రంలో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న నిర్వాహకుడు

**కాంగ్రెస్ పార్టీ కొడంగల్ మండల ప్రచార కార్యదర్శి ఎస్.సోమశేఖర్**

**కొడంగల్ రూరల్, డిసెంబరు 14 (ప్రభాత వార్త):** కొడంగల్ పట్టణంలోని ఏపీజీవీబీ బ్యాంకులో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రంలో నిర్వాహకుడు అంబదాస్ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి ఎస్.సోమశేఖర్ ఆరోపించారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆధార్ అప్‌డేట్, నమోదు తదితర వాటి కోసం కేంద్రానికి వచ్చే ప్రజల పట్ల అసభ్య పదజాలంతో ఇప్పుడు కాదు, రేపు రండి, మీ ఇష్టం వచ్చిన చోట చేసుకోవాలని బెదిరించడం జరుగుతుందన్నారు. ప్రజల పట్ల అమర్యాదగా మాట్లాడుతూ తన ఇష్టానుసారంగా ఒక్కొక్కరి దగ్గరి నుంచి నిబంధనలకు విరుద్ధంగా రూ.200 వరకు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## యువత అభ్యున్నతి కోసం నిరంతరం కృషి

**కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్ బూనేటి**



న్యూఢిల్లీలో కేంద్ర సహాయ మంత్రితో మారుతి కిరణ్ బూనేటి

**కుల్కచర్ల;డిసెంబర్14;ప్రభాతవార్త;** యువత అన్ని రంగాల్లో నైపుణ్యం సాదించేందుకు కృషి చేస్తున్నట్టు కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాద్యక్షుడు మారుతి కిరణ్ భూనేటి అన్నారు. గురువారం కేంద్ర ఐటి సహాయ మంత్రి చంద్రశేఖర్ రాజీవ్‌ను ఆయన నివాసంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తే యువతకు ఉపాది అవకాశాలు కలుగుతాయని ఎలక్ట్రానిక్స్ ఐటి సహాయ మంత్రికి ఆయన వివరించారు.తెలంగాణ రాష్ట్రంలో లక్షల మంది విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉపాది లేక నిరుద్యోగులుగా ఉన్నారని రాష్ట్రంలోని 60శాతం మంది విద్యార్థులు హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో ప్రభుత్వ ఉద్యోగాల కోసం అధిక మొత్తలో డబ్బులు వెచ్చించి శిక్షణ తీసుకుంటున్నారని తెలిపారు.ఈ ప్రాంతాలలో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలను ఎర్పాటు చేస్తే యువతకు ఉపాది అవకాశాలు కలుగుతాయని ఆయన వివరించారు.దీనికి సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి సంబందిత అధికారులతో మాట్లాడి శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసే విదంగా కృషి చేస్తాను అన్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బాజాపా సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సంక్షేమానికి టిఎన్‌జిఓస్ కృషి

**మేడ్చల్ జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు బి.రవిప్రకాశ్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 14, ప్రభాతవార్త**

పంచాయతీ కార్యదర్శుల సంక్షేమానికి, అభ్యున్నతికి టిఎన్‌జిఒస్ కృషి చేస్తుందని జిల్లా ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్, జిల్లా టిఎన్‌జిఒస్ అధ్యక్షులు బి.రవిప్రకాశ్ పేర్కొన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా కీసర మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం సమావేశం ఆయన ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగ జిల్లా టిఎన్‌జిఒస్ అధ్యక్షులు బి.రవిప్రకాశ్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులకు ప్రమోషన్స్, రెగ్యులరైజేషన్ (ఒపిఎస్), ఉద్యోగులను (జిపిఎస్)లకు పధోన్నతి కల్పించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకవెళ్తామన్నారు. ఉద్యోగుల పనిభారాన్ని తగ్గించే విధంగ పంచాయతీ కార్యదర్శుల ఆన్‌లైన్ అప్‌డేషన్ మొబైల్ యాప్లో పనులను తగ్గించే విధంగ చర్యలు తీసుకోవాలని కోరారు. 2018పంచాయతీరాజ్ చట్టంను సవరించాలని, పంచాయతీ కార్యదర్శుల విధులు,బాధ్యతలు పునర్వచించాలని ఆయన ప్రభుత్వాని కోరారు. పంచాయతీ కార్యదర్శిల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకవెళ్తామన్నారు. ఈ సమావేశంలో కీసర ఎంపిడిఓ గ్యామ ఈశ్వర్, కేంద్ర సంఘం ఇసి సభ్యులు వేణుగోపాల్‌రెడ్డి, టిఎన్‌జిఒస్ జిల్లా సంయుక్తకార్యదర్శి శ్రీచంద్, జిల్లా సభ్యులు మహేశ్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్, జిల్లా అధ్యక్షులు టి.వేణుగోపాల్, కోశాధికారి విజయ్‌కుమార్, శశికుమార్, ప్రధాన కార్యదర్శి సునీత, సభ్యురాలు శోభారాణి, ఇసి సభ్యులు బిల్‌కలెక్టర్ మహేందర్‌రెడ్డి, పలువురు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న హైస్కూల్ జిహెచ్‌ఎంకు సన్మానం

**శామీర్‌పేట, డిసెంబరు 14, ప్రభాతవార్త**

దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు స్వరూపారాణి బదిలీ కావటంతో ఆ గ్రామ మాజీ ఎంపిటిసి బి.జైపాల్‌రెడ్డి, పలువురు గ్రామ పెద్దలు ఘనంగ సన్మానించారు. గురువారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూపారాణి దత్తాయిపల్లికి యాదాద్రి- భువనగిరి జిల్లాకు బదిలీ కావటంతో ఆమెను పలువురు మర్యాద పూర్వకంగ సన్మానించి అభినందించారు. ఈ పాఠశాలలో కొన్ని సంవత్సరాల నుంచి విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందారని, విద్యార్థుల విద్యాప్రగతికి కృషి చేశారని, పాఠశాల అభివృద్ధికి ప్రత్యేకంగ కృషి చేశారని వారు అన్నారు. ఈ పాఠశాలకు నూతన జిహెచ్‌ఎంగా బాలేశ్ బాధ్యతలు స్వీకరించటం జరిగిందని వారికి స్వాగతం పలకటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బి.జైపాల్‌రెడ్డితో పాటు గ్రామ పెద్దలు రామారావు, నర్సింహ్మారెడ్డి, ఆలయ పూజారి రాము, పాఠశాల పూర్వ విద్యార్థులు గోవిందరెడ్డి, రామరాజు, పలువురు ఉపాధ్యాయులు, పలువురు పాల్గొని ఆమెను ఘనంగ సన్మానించారు.

## బొమ్మరాసిపేట్‌లో సొడాలమ్మ ఆలయం వద్ద బోర్ వేసిన దాత

**శామీర్‌పేట, డిసెంబరు 14, ప్రభాతవార్త**

బొమ్మరాసిపేట్ గ్రామంలోని సొడాలమ్మ ఆలయం వద్ద దాత అయ్యంగారి లక్ష్మారెడ్డి ఉచితంగ బోర్ వేయించి మోటర్‌ను ఏర్పాటు చేశారు. శామీర్‌పేట మండలంలోని బొమ్మరాసిపేట్ గ్రామంలోని సొడాలమ్మ ఆలయం వద్ద గతంలో యాదవ సంఘం నాయకులకు ఇచ్చిన మాట ప్రకారం ఉచితంగ బోర్ వేయించినట్లు నీరు పుష్కలంగ పడటంతో వెంటనే మోటర్ కూడ ఏర్పాటు చేయించినట్లు దాత అయ్యంగారి లక్ష్మారెడ్డి తెలిపారు. దాత లక్ష్మారెడ్డికి యాదవ సంఘం వారు ప్రత్యేకంగ దన్యవాదాలు తెలిపారు. అదే విధంగ కర్కాకలమ్మ గడ్డ కాలనీ వాసులకు దాహార్తిని తీర్చటానికి గతంలో ట్యాంకర్‌తో నీటిని సరఫరా చేయటం జరిగిందన్నారు. కాలనీ వాసులకు కొత్తగ బోర్ వేయించి మోటర్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. దీనిలో యాదవ సంఘం నాయకులు, కర్కకాలమ్మ కాలనీ వాసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా అయ్యప్ప స్వామి పడిపూజ

కొత్తూర్, డిసెంబర్ 14, ప్రభాతవార్త : స్వామియే శరణం అయ్యప్ప.... శరణం శరణం అయ్యప్ప.... అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో కొత్తూర్ మర్మోగింది. కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని జర్నలిస్టు మధుసూదన్‌గౌడ్ సోదరుడు వంశీగౌడ్ స్వామి ఆధ్వర్యంలో శర్మ పంతులు కుమారుని నేతృత్వంలో అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..... అయ్యప్ప స్వామి మాలధారణ చేసిన అయ్యప్ప భక్తులు కఠిన నియమాలతో దీక్ష చేపడతారు. నియమనిష్టలతో ఏకభుక్తం తింటూ అయ్యప్ప స్వామికి పూజలు చేస్తూ 41రోజుల పాటు దీక్షను కొనసాగిస్తారు. కఠిన నియమాల్లో బిక్షకు అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. పూజ కార్యక్రమంలో కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, ఎర్రవల్లి నాగరా జుచారి, నవీన్‌చారి, గురుస్వాములు శర్మపంతులు స్వామి, దాసరి నరసిం హాస్వామి, దాసరి శ్రీనుస్వామి, చెన్నారెడ్డి స్వామి, లక్ష్మారెడ్డిస్వామి, సురేష్ గౌడ్ స్వామి, నరేష్‌గౌడ్‌స్వామి,రాఘవేందర్‌స్వామి, లడ్డు స్వామి, శ్రీకాంత్‌స్వామి, శ్రీవాస్తవస్వామి, అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు ఉన్నారు.

## పత్తిమిల్లును తనిఖీ చేసిన తహాశీల్దార్

**కొడంగల్,డిసెంబర్ 14ప్రభాతవార్త** కొడంగల్ మండల పరిధిలోని చిన్ననందిగామ స్టేజీ సమీపంలోని పత్తిమిల్లు(విజయ ఇండస్ట్రీస్)ను తహాశీల్దార్ బి.విజయ్‌కుమార్ తనిఖీ చేశారు.గురువారం పత్తిమిల్లును సందర్శించిన ఆయన మిల్లు యజమానులతో మాట్లాడారు.రైతుల నుంచి కొనుగోలు చేస్తున్న పత్తి కొనుగోలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.కొనుగోలు చేసిన స్టాక్ వివరాలతో పాటు ధరలు తదితర అంశాలపై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రైతులు సాగుచేసిన పత్తిని విక్రయించే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.అంతకుముందు మండలంలోని పెద్దనందిగామ తదితర గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహాశీల్దార్ పరిశీలించారు.ఈ సందర్భంగా పీఏసీఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్తగోపాల్ తదితరులున్నారు.

## ఈనెల 17 నుంచి వేంకటేశ్వర దేవాలయంలో ధనుర్మాస పూజలు

**కొడంగల్,డిసెంబర్ 14ప్రభాతవార్త** పేదల పెన్నిధిగా పేరుగాంచి రెండవ తిరుపతిగా వెలుగొందుతున్న శ్రీమహలక్ష్మి వేంకటేశ్వర దేవాలయంలో ఈనెల 17 నుంచి నుంచి ధనుర్మాస పూజలు ప్రారంభం కానున్నాయని ఆలయ ధర్మకర్తలు తెలిపారు.తిరుమల తిరుపతి దేవాలయంలో మాదిగానే ఆలయంలో వేకువ జామున సుప్రభాత సేవతో మొదలుకొని శ్రీమాన్ ధరూరి శ్రీనివాసాచారి అద ్వర్యంలో తీరుప్పావై పారాయణం పఠనం చేశారు.అంతకుముందు స్వామి వారికి విశేష అలంకరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు నందారం శ్రీనివాస్ మాట్లాడుతు ఈనుల 17 నుంచి ప్రారంభంకానున్న ధనుర్మాస పూజలు జనవరి 14 వరకు పూజలు కొనసాగుతాయన్నారు.

## ప్రతి ఒక్కరూ దైవ కార్యక్రమంలో పాల్గొనాలి

**కుల్కచర్ల;డిసెంబర్14;ప్రభాతవార్త;** ప్రతి ఒక్కరూ దైవ కార్యంలో ముందుండాలని బ్లాక్‌బి అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్ అన్నారు.గురువారం కుల్కచర్ల అయ్యప్ప సేవాసమితి ఆద్వర్యంలో మాలాదారులైన అయ్యప్ప స్వాములకు పండ్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకుంటిత దీక్షా,కఠోరమైన నిష్టలతో 41 రోజుల పాటు దైవ కార్యం వహించే అయ్యప్ప స్వాములకు తమ వంతు సహయం అందించామని తెలిపారు.రాబోవు రోజుల్లో మరిన్ని సేవలు అందించేందుకు సిద్దంగా ఉన్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో యువ నాయకుడు కుమ్మరా స్వామి,సాల్వీడ్ లాలు,కర్రె వినోద్‌కుమార్,గాదె వెంకటేష్ తదితరులు పాల్గొనారు.



స్వాములకు పండ్లు ప్రదానం చేస్తున్న దృశ్యం



కందుకూరు మండలంలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిశేకం చేసిన కాంగ్రెస్ శ్రేనులు

## సిఎం రేవంత్‌రెడ్డికి రుణపడిఉంటాం

**కందుకూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** ప్రజా ప్రయోజనాల దృష్టా హైద్రాబాద్ ఫార్మాసిటి స్దానంలో మెగా టౌన్‌షిప్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలంగాణ సిఎం ఎ రేవంత్‌రెడ్డి ప్రకటిచడం అభినందనీయమని ఇది బావితరాల భవిష్యత్తుకు అరోగ్యదాయకమని మాజీ జెడ్పిటిసి ఏనుగు జంగారెడ్డి పిఎసిఎస్ మాజీ చెర్మెన్ సరికొండ మల్లేష్, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు జి శమంతప్రభాకర్‌రెడ్డిలు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హైద్రాబాద్ ఫార్మాసిటి రద్దును సిఎం ప్రకటించగా కాంగ్రెస్ శ్రేనులు మండల కేంద్రంతో పాటు అయా గ్రామాలలో గురువారం ప్రజలు సంబురాలు జరుపుకున్నారు. మండలంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్ క్రిష్ణానాయక్ ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిశేకం చేసి మిటాయిలు పంచుకున్నారు. జిల్లా గ్రంధాలయసంస్ద మాజీ చేర్మెన్ కె పాండురంగారెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ రాణాప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి సరికొండపాండు, అందుగుల సత్యనారాయణ, సులేమాన్, ఎస్ వెంకట్రాంరెడ్డి,నర్సింహ్మాచారి, జగన్, ఎగ్గిడిక్రిష్ణ, వినోద్‌చారి, రాకేష్‌గౌడ్, అజీజ్, అప్జల్, సిద్దేశ్వర్‌గౌడ్, సుదాకర్‌రెడ్డి, ప్రశాంత్, మదన్‌పాల్‌రెడ్డి, నర్సింహ్మా, రాకేష్‌గౌడ్, వెంకట్‌నారాయణరెడ్డి, సత్యనారాయణరెడ్డి, కిషన్‌పటేల్, మల్లయ్య, శ్రీకాంత్‌రెడ్డి, వీరేశం, యుగేందర్‌రెడ్డి,మీర్ఖాన్‌పేట మాజీ సర్పంచ్ నర్సింహ్మా పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



అభయాంజనేయస్వామి ఆలయంలో భజనలు చేస్తున్న భజన మండలి సభ్యులు

**ఆమనగల్లు, డిసెంబర్14, ప్రభాతవార్త:** ఆధ్యాత్మికత ఎంతో శక్తివంతమైనదని, ఇది వ్యక్తుల జీవితం, మానసిక, శారీరక, సామాజిక శ్రేయస్సుకు దోహదపడుతుందని శ్రీ శివానందస్వామి అన్నారు. భక్తి సంబంధమైన భావనగా దీనిని పరిగణించాలని ఆయన సూచించారు. సందర్భంగా కూరగాయల మార్కెట్‌లోని శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో శ్రీ అభయాంజనేయస్వామి భజన మండలి ఆధ్వర్యంలో బుధవారం కార్తీక మాసం ముగింపు వేడుకలు నిర్వహించారు. 30రోజుల పాటు శ్రీ అభయాంజనేయస్వామి భజన మండలి ఆధ్వర్యంలో నిత్యం భజనలు గావించారు. ముగింపు వేడుకల కార్యక్రమానికి శ్రీ శివానందస్వామి ముఖ్య అతిథిగా హాజరై ఆధ్యాత్మికత ప్రవచనాలు అందించారు. ప్రవచనాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. ఆభయాంజనేయున్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ముగింపు వేడుకల సంధర్బంగా చేసిన భజనలు, కీర్తనలతో ఆ ప్రాంతం మారుమ్రోగింది. ముఖ్య అతిథి శ్రీశివానందస్వామిని నిర్వహకులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు వల్లభదాసు గౌడ్, కార్యదర్శి దొంతు సత్యనారాయణాచారి, పాలోజు బుచ్చి రాములు, పాలోజు కృష్ణయ్య, భాస్కరాచారి, జంగయ్య, శ్రీహరి, చక్రపాణి, రామాచారి, పార్థసారథి, లక్ష్మయ్య, వెంకటాచారి, మాణిక్యాచారి తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 14,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గురువారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిశారు. ఈ సందర్భంగా శంకర్‌కు శాలువాలు కప్పి సన్మాణం చేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల స్థితిగతులను ఎమ్మెల్యేకు వివరించారు, మండలంలో ఎక్కువ శాతం వ్యవసాయంపై ఆధారపడి ప్రజలు తీవనం సాగిస్తున్నారని వ్యవసాయ రంగానికి పెద్దపీఠ వేయాలని ఎమ్మెల్యేను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు యూత్ కాంగ్రెస్ సభ్యులు ముందుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వూణు గోపాల్, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు చందునాయక్, అన్వర్, భాస్కర్, రామకృష్ణ, వెంకటేష్, నవీన్‌గౌడ్, సురేందర్, నందు, మసూద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగారెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శ

**కోట్‌పల్లి,డిసెంబరు 14, ప్రభాతవార్త;** మోమిన్‌పేట్ మండల పరిధిలోని మల్‌రెడ్డిగూడెం గ్రామానికి చెందిన పాండురంగారెడ్డి కూమారుడు అభిలాష్‌రెడ్డి ఇటీవల కాలంలో మరణించడంతో గురువారం నాడు మల్‌రెడ్డిగూడెం గ్రామానికి వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు అనంద్ వెళ్ళి వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి తన ప్రగఢ సానుభూతి తెలియజేశారు. అయన వెంట బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు,

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

**నందిగామ డిసెంబరు14,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నందిగామలోని శ్రీ అయ్యప్ప దేవాలయం స్వాముల శరణు ఘోషతో మార్మోగుతుంది.ప్రముఖ రియల్ ఎస్టేట్ పారిశ్రామికవేత్త,సువర్ణభూమి ఇన్ఫ్రాస్ట్రక్చర్ అధినేత తుడి రామ లచ్చయ్య గురువారం స్వాములకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా లచ్చయ్య మాట్లాడుతూ...అయ్యప్ప దీక్షలో ఉన్న స్వాములకు అన్నదానం చేయడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు.ఈ వేడుకల్లో గురుస్వాములు బి.లక్ష్మయ్య యాదవ్,దేపల్లే అశోక్ గౌడ్,బి.కృష్ణ గౌడ్,ఎదిరే శ్రీకాంత్ గౌడ్,తుమ్మల నర్సింలు యాదవ్,చింటోటి శివ కుమార్ గౌడ్,హరీజీవన్,జంగయ్య గౌడ్,నంబ రాజు చారి,రంగాపూర్ శేఖర్ గౌడ్,గడ్డల శ్రీశైలం ఉన్నారు.

## తెలంగాణ స్పీకర్‌కు శుభాకాంక్షలు

**నందిగామ డిసెంబరు14,ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌గా ఏకగ్రీవంగా నియమితులైన గడ్డం ప్రసాద్‌కు గురువారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.యువ లెజెండరీ ఎమ్మెల్యేగా జనం మెచ్చిన,నచ్చిన జననేతగా ఎదిగి జన విజేతగా నిలిచిన వీర్లపల్లి శంకర్‌ను నియోజకవర్గ ప్రజలు జయహో వీర్లపల్లి శంకర్ అంటూ జన నీరాజనాలు పలుకుతూ దీవిస్తున్నారు.ఇంతింతై...వటు డింతై అన్నట్లుగా సామాన్య నిరుపేద కుటుంబం నుండి వచ్చిన ఆయన ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లిలో అడుగెటడం షాద్‌నగర్ చరిత్ర పుటల్లో నిలిచిందన్నారు. కోటి కాంతుల చిరునవ్వులతో మీకు ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలు,మానసిక దైర్యం,మనోబలాన్ని ఆ భగవంతుడు మీకు నిండు నూరేళ్ల ఇవ్వాలని మీ పాలన హయాంలో షాద్‌నగర్ అన్ని మౌలిక సదుపాయాలతో ప్రగతి సాధించి,రూపురేఖలు మారాలని ఆకాంక్షిస్తూ ,నియోజకవర్గ ప్రజలు,అభిమానులు, భగవంతుని కోరుకుంటున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ..ఆత్మాభిమానానికి అందలం ఇచ్చిన షాద్‌నగర్ నియోజకవర్గం ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన ఊపిరి ఉన్నంతకాలం షాద్‌నగర్ నియోజకవర్గం ప్రజలకు సేవకుడిగా పని చేస్తానన్నారు.